చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 222

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

మంగళవారం | 7 ఏప్రిల్ | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA





# లక్ష్మీ నరసింహుల దివ్య సన్నిధిలో
# ముక్కోటి దేవతల ఆశీస్సులతో
# పవిత్ర ఆధ్యాత్మిక వేడుకలు

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కొలువు తీరిన దివ్యక్షేత్రంలో ఏప్రిల్ 19న పరమ పవిత్రమైన వైదిక క్రతువులతో ఆధ్యాత్మిక యాగ, కల్యాణ మహోత్సవాలతో కూడిన ధార్మిక దైవిక కార్యక్రమా లు నిర్వహిస్తున్నారు. యాదగిరి గుట్టలోని ము న్నూరు కాపు భవన్ లో ఆ దేవ దేవుని ఆశీస్సులతో నేతి విద్యాసాగర్ నేతృత్వంలో ఈ ఆధ్యాత్మిక సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలి పారు. ఈ కార్యక్రమాల్లో భక్తి ప్రపత్తులతో పాల్గొంటే జన్మ ధన్యమైనట్లేనని పండితులు చెబుతున్నారు. ఏప్రిల్ 19 ఆదివారం నాడు రోజంతా వేద మంత్రాలు.. మంగళ వాద్యాల నడుమ యాగాలతో పాటు స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని నిర్వహిస్తారు. ఆ రోజు ఉదయం ఆరు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఆధ్యాత్మిక వైభోగం ఉట్టిపడేలా ముక్కోటి దేవతలు మురిసిపోయేలా ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.




## విశ్వ శాంతి కోసం అద్భుతమైన యాగం

ఏప్రిల్ 19న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మూడు గంటల పాటు శ్రీ సుదర్శననరసింహ విశ్వశాంతి మహాయాగం జరుగుతుంది. ఇందులో 108 జంటలు పాల్గొనేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అగ్నిహోత్రం సాక్షిగా వేద మంత్రాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ క్రతువును నిర్వహిస్తారు. నిష్ణాతులైన వేదపండితులు వేద



మంత్రాలు పఠిస్తూ యాగాన్ని నిర్వహిస్తారు. ఈ యాగం వల్ల మనలోపల..మన చుట్టూరా ఉన్న దుష్టశక్తుల ప్రభావాన్ని పూర్తిగా తొలగించడమే కాకుండా యాగకర్తలకు దైవ రక్షణ దక్కుతుంది. ఈ యాగం వల్ల ప్రపంచ వ్యాప్తంగా శాంతి నెలకొనడంతో పాటు లోకాభివృద్ధి జరుగుతుందని వేదపండితులు అంటున్నారు. లోక కళ్యాణానికి ఇది దోహద పడుతుందని వారు చెబుతున్నారు. చందోబద్ధమైన వేద మంత్రాలు..వాటికి అనుగుణంగా ఎగసి పడే హోమ జ్వాలలు కలిసి తిరుగులేని దివ్య శక్తిని సృజిస్తాయని వారు వివరిస్తున్నారు. ఈ మహాయాగంలో పాల్గొన్న దంపతులకు ఆ దేవ దేవుని కటాక్షం సిద్ధిస్తుందని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు.







# కన్నుల పండువగా
# కళ్యాణ మహోత్సవం




సకల లోకాలను చల్లగా చూసే ఆ మహావిష్ణువు రూపమైన నరసింహ స్వామికి..ముల్లోకాలనూ కటాక్షించే లక్ష్మీదేవికి కళ్యాణం చేయడం అంటే జీవితంలో అంతకు మించిన పుణ్యకార్యక్రమం ఇంకేముంటుంది. ఏప్రిల్ 19న మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటి గంటన్నర వరకు శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ వేడుక చూడ్డానికి రెండు కళ్లు చాలవు. లక్ష్మీనరసింహుల కళ్యాణాన్ని జీవితంలో ఒక్కసారి వీక్షిస్తేనే జన్మజన్మల పాపాలు పోవడంతో పాటు మనసులో ఉన్న కోరికలన్నీ నెరవేరుతాయని అంటారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఒక వెయ్యి ఎనిమిది జంటలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులతో పాటు వారి బంధుమిత్ర సపరివారాలకు కూడా ఆ దేవదేవుని కృప లభిస్తుందని నమ్ముతారు.సనాతన ధర్మం ప్రకారం ఈ వేడుకను దగ్గరుండి వీక్షించాలంటే జన్మజన్మల పాటు పుణ్యం చేసుకుని ఉండాలంటారు.ఈ పవిత్ర కళ్యాణ ఉత్సవంలో పాల్గొంటే ముక్కోటి దేవతల ఆశీస్సులు తక్షణమే లభిస్తాయి. జీవితంలో ఇక తిరుగే ఉండదని నిర్వాహకులు చెబుతున్నారు.



## భక్తి ముక్తి దాయకం..
## విష్ణు సహస్ర నామ పారాయణం




దేవ దేవుడి పేరేమిటి? దేవుడికి ఒక్క పేరేంటి? భక్తులు ఏ పేరుతో పిలిచినా ఆ మహాదేవుడు పలుకుతాడు. అందుకే విష్ణుభగవా నుడికి వేన వేల పేర్లు ఉన్నాయి. విష్ణుమూర్తి నామాలను స్మరిస్తే మనలోని అణువణువులోనూ అద్భుత ప్రకంపనలు పుడతాయి. అవి తెలియని శక్తిని దివ్యమైన ఆనందాన్ని కలిగిస్తాయి. ఏప్రిల్ 19వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల సమయం నుంచి నాలుగు గంటల వరకు గంట సేపు వందలాది మంది విష్ణు సహస్ర నామ పారాయణం చేస్తారు. ప్రత్యేకంగా మహిళా భక్తులే ముక్తకంఠంతో ఈ పారాయణం చేస్తారు. విష్ణు సహస్ర నామ పారాయణం చేసిన వారికి ఎంత పుణ్యం దక్కుతుందో అది విన్నవారికి కూడా అంతే పుణ్యం దక్కుతుందంటారు పండితులు. వందలాది గొంతులు ఒక్కసారిగా ఒకటే లయతో ఈ పారాయణం చేస్తోంటే వినడానికి రెండు చెవులు చాలవు. ఆనందానుభూతి పొందడానికి ఒక్క మనసు చాలదు. ఈ భాగ్యం దక్కడానికి ఒక్క జీవితం చాలదు. అటువంటి అరుదైన అద్భుతమైన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం అంటే ఎన్నో జన్మలనుండి చేసుకున్న పుణ్యమే కారణం అంటున్నారు విప్రులు. పారాయణం చేస్తున్నంత సేపూ మనసుల్లో ఎలాంటి చెడు ఆలోచనలూ ఉండవు. చుట్టూరా ఉన్న వాతావరణమే ఆధ్యాత్మికత పరిమళంతో నిండిపోయి దైవత్వం గుబాళిస్తుందని అంటా రు. వీటితో పాటు చిలు కూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు సి.ఎస్. రంగరాజన్ చేత ప్రత్యేక ప్రవచన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారు. భక్తులకు ధార్మిక మార్గంలో నడిచేందుకు అవసరమైన దిశానిర్దేశనం చేసేలా ఈ ప్రవచనం ఉంటుంది.ఈ అన్ని కార్యక్రమాల్లోనూ భక్తులు పెద్ద సంఖ్యలో







పాల్గొని జన్మ ధన్యం చేసుకోవాలని నేతి శ్యామ్ సుందర్ పిలుపు నిచ్చారు. యాదాద్రి అంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకునేలా ఉండే ఈ కార్యక్రమంలో . కే కేశవరావు వి హనుమంతరావు ఆది శ్రీనివాస్ దానం నాగేందర్ గంగుల కమలాకర్ వృద్ధిరాజు రవిచంద్ర. బండి సంజయ్



ధర్మపురి అరవింద్ కొండా మురళి సోమరపు సత్యనారాయణ ఎండ లక్ష్మీనారాయణ పుట్ట మధు జాజుల సురేందర్ కోరు కంటి చందర్ పల్లంరాజు ఆకుల లలిత బాజిరెడ్డి గోవర్ధన్ కన్న లక్ష్మీనారాయణ డీకే శ్రీనివాస్ రూప బొత్స సత్యనారాయణ పులి రవీందర్ శంబీపూర్ రాజు జోగు రామన్న పొన్నాల లక్ష్మయ్య వంగవీటి రాధా వినయ్ భాస్కర్ వంగవీటి ఆశ కిరణ్ పలుగుల శ్రీనివాస్ శ్రీగిరి విక్రమ్ వంటి ప్రముఖులు విచ్చేయనున్నారని నేతి విద్యాసాగర్ చెప్పారు.

అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405